# రవీంద్రు నిర్యాణం.

భువి చీకటులు గ్రమ్మె నేడు
రవి అస్తమించెంగనరయ్యో!
కిరణమాలిక మత్తి
కాళేయ, కవిరాజా
నిరమించి తనుయాత్రి
పిడనాడ లోకంబు
భువి చీకటులు గ్రమ్మె నేడు

★

కాంతి దమముల్ధాత్రి
వింతగా పెనజిల్లె
రవీంద్ర కవి లేడు
రూపుమాయెగా నేడు
భువి చీకటులు గ్రమ్మె నేడు

★

ఎన్ని వన్నెలక్కల్ల
అనెరయంప నీ కేయి
చీకట్లు కమియించి
వుంకే వెల్గుమనూర్ప్
భువి చీకటులు గ్రమ్మె నేడు

★

రవి యంతరించిన
కవి వెల్వెనంటారు
పూవు రాలిన గాని
తావి నల్చిన రీతి
భువి చీకటులు గ్రమ్మె నేడు

★

చిత్రించె మనుజాడై
చిన్నిలాపాలెల్ల.
దివిజాడై కవిరాజా
నోరను నా రవికీర్తి
భువి చీకటులు గ్రమ్మె నేడు

★

కోయిలకు గానంబు
గిరి పువారెవరింక
పుష్పాలు చూచేము
పొంకి హాస్యముబిరియా
భువి చీకటులు గ్రమ్మె నేడు

★

అందగాడా మగని
వందనము కర్పించి
కవిలక్ష్మి కన్నీరు
మున్నీరు గను జేన్య
భువి చీకటులు గ్రమ్మె నేడు

—ధరణికోట శ్రీరాం.

---

# విఘ్నేశ్వర మహోత్సవం

నెల్లూరుజిల్లా హిందూమహాసభవారి యాజమాన్యమున వినాయకచతుర్థినాడు నెల్లూరు పేటలో విఘ్నేశ్వర మహోత్సవము అతి వైభవముగ జరుపబడెను. మూలపేట బ్రాహ్మణవీధి నుండి బజారుగుండా సంతపేటదాటి ట్రంకురోడ్డు మీదుగా పోయినవి. కోమలోని అంగళ్లన్ని మధ్యాహ్నము నుండి మూయబడెను. హిందూ నాపులతోగూడా ముసల్మానులనాపులును చిన్నబజారులో మూసిరి. పోలీసు బందోబస్తు చక్కగా ఏర్పాటుచేసిరి. షుమారు 10,000 మంది ఈ మహోత్సవములో పాల్గొనిరి. పోలీసువారు యే లాటి ప్రదర్శనములును కూడదని నిషేధించి నంబడి అర్థ మేమో. —బి. వి.

---

# నెల్లూరుజిల్లాలో

## పెట్రోలు రేషనువల్ల నిల్పబడిన బస్సులు

| మార్గము. | మైళ్లు. | నిల్పినవిఎన్ని. | ఎవరివి? |
|---|---|---|---|
| నాయుడుపేట_మద్రాసు | 396 | 3 | యునైటెడ్ |
| వెంకటగిరి_నెల్లూరు | 100 | 1 | ,, |
| నెల్లూరు_కావలి | 256 | 4 | యునైటెడ్ నటేరియా కృష్ణవిలాస్ ఆండాళ్ |
| నెల్లూరు_ఆత్మకూరు | 68 | 1 | యం.బి. యస్ |
| నెల్లూరు_వింజమూరు | 108 | 1 | ఉషా |
| నెల్లూరు_కందుకూరు | 140 | 1 | కృష్ణ |
| కందుకూరు_నెల్లూరు | 126 | 1 | ఆండాళ్ |
| రా॥ పట్నం_నెల్లూరు | 106 | 1 | ,, |
| సిం॥కొండ_పామూరు | 184 | 1 | నటేరియా |
| ,, కందుకూరు | 18 | 1 | ,, |
| వెంకటగిరి_నెల్లూరు | 200 | 2 | ,, |
| రా॥పాళెం_నెల్లూరు | 168 | 2 | ,, |
| నాయుడుపేట_నెల్లూరు | 84 | 1 | ,, |
| వంగోలు_కొండపి | 88 | 1 | ,, |
| సిం॥ కొండ_కనిగిరి | 78 | 1 | ,, |
| కనిగిరి_కావలి | 128 | 1 | ,, |
| కావలి_కొండపి | 82 | 1 | ,, |
| గూడూరు_కోట | 34 | 1 | ,, |
| నెల్లూరు_గూడూరు_రాపూరు | 68 | 1 | యం.బి.యస్ |
| కోవూరు_నెల్లూరు_యాపూరు | 70 | 1 | వేలు |
| కావలి_పెదపవని | 60 | 1 | హనుమాన్ |
| కనిగిరి_ఒంగోలు | 288 | 3 | స్పెషల్ |
| కనిగిరి_కురిచేడు | 84 | 1 | ,, |
| కనిగిరి_కంభం | 78 | 1 | ,, |
| కందుకూరు_కొత్తపట్నం | 78 | 1 | రెండుసార్లు |
| నెల్లూరు_సీతారాంపురం | 320 | 2 | ఆం॥ నటే॥ |
| నెల్లూరు_సోమశిల | 124 | 2 | కృష్ణ మై॥ |

మొత్తము 10355 మైళ్లలో పెట్రోల్ రేషన్ వల్ల 3840 మైళ్లకి 38 బస్సులు తగ్గింపబడినవి.

---

## మోటారుకార్ల సంఖ్య

1938 అంత్యము వరకే యీలెక్కలు తేలినవి అప్పటికి మోటారుకార్లసంఖ్య (ప్రైవేటుకార్లు టాక్సీలు, ట్రక్కులు, బస్సులు.):—

| | |
|---|---|
| ప్రపంచంలో మొత్తము 42,310,000 దీనిలో | |
| సం॥ రాష్ట్రములు | 29,210,000 |
| గ్రేట్ బ్రిటను, ఉ॥ ఐర్లాండు | 2,550,000 |
| ఫ్రాన్సు | 2,250,000 |
| జర్మనీ | 1,700,000 |

దీనిలో సైన్యములకు సంబంధించినవి చేరవు.

---


స్కూలు
# పుస్తకాలు

హైస్కూళ్లకు - ఎలిమెంటరి స్కూళ్లకు - అన్నిస్కూళ్లకు ప్రతిపుస్తకం ఇక్కడ దొరకుతుంది. ధరలు తక్కువ. ఉపాధ్యాయులకు కమీషన్ లిబరల్ గా యివ్వబడును—

జయప్రభాత్ కంపెనీ,
బుక్ సెల్లర్సు,
(పొత్తూరు లక్ష్మయ్య అంగటిప్రక్క)
బజారు — నెల్లూరు.



# ఉబ్బసానికి

## ఋషి ప్రసాదము

యీదివ్యౌషధము ఘోరారణ్యమందలి మహర్షిసేవాశుశ్రూష ఫలితంగా ప్రసాదింపబడిన వనమూలిక. యీమందు సేవించిన దీర్ఘకాలపు ఉబ్బసము, దగ్గు, శ్వాసకాసలకు శాశ్వతముగా గుణమిచ్చును. మందు సేవించినపూట నుండి జబ్బు తిర్గిరాక పోయిని చేకూర్చును. గుణములేదని నిరూపిస్తే రు 100 యిస్తాం. మీరు స్వయముగావచ్చిగూడ మాఆశ్రమములో చికిత్స పొందవచ్చు, జబ్బు 15 రోజులలో పూర్తిగా నెమ్మదిస్తుంది.

15 రోజులకు వచ్చేమందు క్రయం రు 2—0—0.

ఆత్మానందాశ్రమం,
బుచ్చిరెడ్డిపాళెం - (వయా) : నెల్లూరు.



# రాధాగోపాల్ కంపెని.

పేరుబడసిన బంగారు, వెండి

నగల వ్యాపారులు

305 & 306 చిన్నబజారు :: :: నెల్లూరు



# 5 రూపాయలతో

## నెలకు రు 550 లు సంపాదించండి



మాయొక్క అసలైన అమెరికను క్రొత్త బంగారం యేజన్సీ తీసుకొని మీరు నెల 1.కి రు 550 లు సంపాదించగలరు. ఈబంగారాన్ని గీటురాయిమీద గీస్తే అసలు బంగారం వన్నె చూపిస్తుంది. దీన్ని తీగెలుగా తీయవచ్చు. పలకలుగా చేయవచ్చు. అన్నిరకములైన ఆభరణాలూ దీనితో తయారు చేయవచ్చు. ఎంత తెలివిగల్ల కంసాలయినా దీన్ని అసలు బంగారంకాదని తెలుసుకునేది కష్టం. క్రొత్తరకం ఆభరణాలన్నీ దీనితో తయారుచేసి మావద్ద స్టాకులో యున్నవి. మీరు ఈదినమే మీయూరి యేజన్సీకొరకు వ్రాయండి. శాంపిల్ పెట్టె ఒకటి పంపుతాము. అందులో 3 తులాల అమెరికను బంగారున్ను, ఒకజత ఫ్యాన్సీ గాజులు, ఒక బొంబాయి ఫేషను ఉంగరము, ఒక జత క్రొత్తరకం తెమ్మంట్లు, ఒక గుండీల జత యింకా ఒక 1941_42 సం॥ కేలండరు ఉంటవి. శాంపిలుపెట్టె అసలు ఖరీదు రు 25/లు. కాని ప్రత్యేకంగా దీన్ని యిప్పుడు రు 5/- లకే అమ్ముచున్నాము. యీదినమే ఆర్డరు వ్రాయండి, బర్మా, సిలోను వగైరాలనుండివచ్చు ఆర్డరుకు డబ్బు ముందుగానే పంపాలి. అసలు అడ్రసును గమనించండి.

**New Gold Supply Co (Z. R. N)**
*Jullundar City.*



# పందలపాక చేనేత బట్టలు

—※—

మామిల్లులో తయారగు ప్రశస్తమైన నిల్వప త్రినూలతో, క్రొత్తరకం నక్షపట్టింపు తానులు—అందమైన అంచుల పంచెల చాపులు - కండువాలు - పాదాతానులు - సిమగుడ్డలను మించి మాపరిశ్రమ ఫలితాన్ని వెలిబుచ్చే అన్నిరకములైన చేతబట్టలను తయారుచేసి స్వల్ప ధరలకే విక్రయించుచున్నాము. దేశాభిమానులు మాబట్టలకొని స్వదేశపరిశ్రమలను ప్రోత్సహించండి. వివరములకు

దీ ఇండియన్ హేండ్-లూమ్ టెక్స్ టైల్సుకంపెనీ,
పందలపాక- రామచంద్రపురం తాలూకా, తూర్పుగోదావరి జిల్లా.

నెల్లూరు జిల్లాకు మాయేజంట్లు:
శ్రీ బొండా రామకృష్ణయ్య అండ్
కావలి నరసిములుగార్లు
హోల్ సేల్ బట్టల వర్తకులు
స్టోనుహౌస్ పేట :: నెల్లూరు.

చిత్తూరు, నార్తుఆర్కాడు జిల్లాలకు ఏజంట్లు
శ్రీ నంద్యాలం కుప్పుస్వామి శెట్టి
అండ్ సన్సు వారు
హోల్ సేల్ బట్టలవర్తకులు, చిత్తూరు.

## నెల్లూరు ముచ్చట్లు

—విమర్శకుడు.

### ముత్తుకూరు రిజిస్ట్రారు

నెల్లూరుజిల్లాలో పబ్లికు యింటరెష్టు తక్కువ. అధికార్లకు ఏ భ్రమలు ఉండవు. అందుకనే యిక్కడికి వచ్చిన ప్రతిపెద్దఉద్యోగి మరోచోటికి పోవడానికి చింతిస్తాడు. ఈజిల్లాలో పెద్దవారంతా తమసంగతే తమదిగాని యితరులసంగతి తమకెందుకని ఉదాసీనంవహిస్తారు. అందువల్లనే అధికారులు అక్రమాలు చేయడం తేలికని చూస్తుంటాము.

ఒక సాదృశ్యం చెప్తాను. ముత్తుకూరు సబ్ రిజిస్ట్రారు పూడేటి అచ్చమ్మ సెటిల్‌మెంటు విషయంలో పార్టీ కిలోబడి ఆమెను మోసగించారన్న విషయం తమరంతా విన్నదే కాని ఇది నిజంగా జరిగివుంటే క్షమించతగ్గ తప్పుగాదు. రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటేగన మోసం చెయ్యాలనుకుంటే యింక ఎవడా స్త్రీకి రక్షణావుంటుంది.

కావున యిది బ్రహ్మాండమైన తప్పు. ఇది కప్పెట్టకూడదు. దీనిలో నిజం తెలిసినవారు జంకక అధికార్లవద్ద స్వయంగా వెళ్లి చెప్పాలె. జిల్లా అధికార్లు రహస్యంగా తమక్రిందివారి మూలకంగా తెలుసుకొని ఆ డిపార్టుమెంటల్ పెద్దకు తెలుపాలె. శేషాల పట్టాభిరామరెడ్డి మున్నగు బోర్డు పెద్దలు ఒకసంఘంగా ఏర్పడి దీని నిజాన్ని తెల్సుకొని పై అధికార్లకు తెలుపాలె. బార్ అసోసియేషన్, జిల్లా రైతుసంఘం, జిల్లా కాంగ్రెస్ సంఘం, జర్నలిస్టుసంఘం, ఈలాటిసంస్థలు ఉపసంఘాల్ని వేసి విచారించి పైవారికి తెలుపాలె. అట్లా చేయకుంటే పబ్లిక్కు ద్రోహం చేశామన్నమాట.

డిపార్టుమెంటల్ పెద్దఅధికారి ఉక్కుపిడుగు. తక్షణం చర్యబుచ్చుకునేవాడు. కాని మనం నిజం చెప్పకుంటే ఆయనమాత్రం ఏమిచేస్తాడు?

జిల్లాలో ఎవరో పెద్దవారు ఆసబ్‌రిజిస్ట్రారుకు సాయపడ పూనుకొన్నారట. అది పెద్దద్రోహం. వీర్రాఘవరెడ్డికి సాయపడవచ్చు. అక్షిని వివాదం లేకుండా ఆమెతో చెప్పి అతనికే సంక్రమించచేయవచ్చు. అదివేరు. కాని ఇంతపెద్దతప్పు చేసిన అధికారినిమాత్రం మన్నించకూడదు. పైన ఉదహరించిన సంఘాలవారు నిజము తెలుసుకోవడానికి ప్రయత్నిస్తారా?

—

## నెల్లూరుజిల్లా రైతు మహాసభ.

శ్రీ భారతీదేవిగారు,
దుగ్గిరాల బలరామకృష్ణయ్య.
చుండి జగన్నాథంగార్ల అధ్యక్ష్యం.

పెళ్ళిడివిజన్ కురిచేడులో నెల్లూరుజిల్లా రైతు మహాసభ 14-9-41 తేదిన జరుగును.

సభా ప్రారంభోత్సవమునకు శ్రీ భారతీదేవి గారును, సభాధ్యక్షతకు దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారును, పతాకోత్సవమునకు చుండి జగన్నాథంగారును, అంగీకరించిరి.

ముఖ్య రైతు నాయకులును, కాంగ్రెసు నాయకులును, జిల్లాబోర్డు అధ్యక్షు, ఉపాధ్యక్షులును సభకు విచ్చేయుదురు.

జిల్లాలో అన్నిభాగాలనుండి రైతులువిచ్చేసి సభను నిర్విఘ్నముగా జరుప ప్రార్థన.

నుసుం ముసలారెడ్డి,
ఆ. సం. అధ్యక్షుడు.

రావిపాటి మహానందిచౌదరి,
ఆర్గనైజరు.

## నెల్లూరుజిల్లా రైతుసంఘ ఎన్నికలు

వాయిదా పడినవి.

జిల్లా రైతుసంఘసభ్యుల ఎన్నిక:—

అభ్యర్థుల నామినేషన్ 30-8-41 అని, ఎలెక్షన్ సెప్టెంబరు 4, 5 తేదులని, కార్యవర్గ ఎన్నిక 10 తేదిని ప్రకటించి యుంటిమి. వ్యవధి చాలాతక్కువగా యున్నందున పైఎన్నికలన్నీ వాయిదా వేయడమైంది. తిరుగా వివరాలు ముందు ప్రకటించబడును.

వంగల్లు కోదండరామరెడ్డి,
జి॥ రై॥ సం॥ అధ్యక్షుడు.

## సత్యాగ్రహ వార్తలు

గోపాలరెడ్డిగారు అక్టోబరులో విడుదల.

★

సి. రాజగోపాలాచారిగారు అక్టోబరు మధ్యలో విడుదల కాబడుదురు.

★

సత్యమూర్తిగారు 28మద్రాసు జైలునుండి విడుదల చేయబడిరి.

★

సత్యాగ్రహోద్యమమునందు మద్రాసు రాజధానిలో పాల్గొనినవారిసంఖ్య 3400. ప్రస్తుతం చెరసాలలోనుండువారిసంఖ్య 1200.

★

ఇండియా డిఫెన్సుచట్టముక్రింద నిర్బంధింపబడియుండువారు 180.

—

## కడపటివార్తలు

ఇరాన్ ప్రభుత్వం యుద్ధంయాపుకొన్నదట.

★

ఆస్ట్రేలియాప్రధాని రాజీనామా ఇచ్చాడు.

★

లెనిన్‌గ్రాడ్ నూస్కోమధ్య రైల్వేలింకును జర్మనులు తెగించామంటారు.

★

8 జర్మను రైల్లను, నాలుగు పెట్రోలుస్థలాలను రష్యన్లు నాశనంచేశారట

★

యుద్ధపరిస్థితులనుబట్టి విపరీతమైన లాభములనుపొందు వర్తకులను శిక్షించుటకు బెంగాలు గవర్నమెంటువారు తీర్మానించారు.

—

### నెల్లూరు బజారు

కొత్త మెలుగోలుకులు పుట్టి రు 92 లు, పాతవి రు 100 జొన్నలు రు 102, రాగులు రు 90 సజ్జలు రు 105 లు.


## విక్రయం

యిండ్లనివాసస్థలము

—

పొగతోటలో కేసంవారి యింటికి దగ్గర 80 అంకణముల ప్లాటు విక్రయించబడును.

వివరాలకు:-

నేషనల్ స్టుడియో,
మశేదారుపేటరోడ్డు–నెల్లూరు.



# ★ భక్తిమాల ★

## [తెలుగు]

| | | |
|---|---|---|
| నిర్మాతలు | — | భాస్కర పిక్చర్సువారు |
| డైరెక్టర్ | — | హరిభాయ్ ఆర్. దేశాయి, బి. ఎ., యం. సి. ఇ. (U. S. A.) |
| తయారు చేసినది | — | వేల్‌స్టూడియోవారి ఆర్. సి. ఎ. రికార్డింగ్‌లో |
| నటకులు | — | అద్దంకి -- భానుమతి |
| కథా విధానము | — | విజ్ఞానోదయము - ఆనందమయము |
| రసములు | — | భయము, బీభత్సము, భక్తి, సంగీతము - నృత్యము |

విడుదల

# సెప్టెంబరు 3

## ఆంధ్రదేశమున 7 ప్రధాన కేంద్రాలలో

| | |
|---|---|
| విజయనగరం — — — సెలెక్టుటాకీస్ | బెజవాడ — — — మారుతి సినిమా |
| కాకినాడ — — — —క్రౌన్‌టాకీస్ | మచిలీపట్నం — — బృందావనటాకీస్ |
| రాజమండ్రి — — కృష్ణపిక్చర్‌ప్యాలెస్ | గుంటూరు — — — రాధాకృష్ణటాకీస్ |

ఇంద్రాటాకీస్ :: సికింద్రాబాద్ (దక్కన్)

ఆంధ్రదేశమంతటా

# విడుదల

★

సెప్టంబరు 11వ తేది

వాహినీవారి

# దేవత



బెజవాడ : సరస్వతి పిక్చర్ పాలెస్

బందరు : మినర్వా టాకీసు

రాజమండ్రి : జయా టాకీసు

సికింద్రాబాద్ : రాజేశ్వరీ టాకీసు

ఏలూరు : శ్రీరామకృష్ణ టాకీసు

విశాఖపట్నం : పూర్ణాథియేటరు

విజయనగరం : శ్రీకృష్ణ సినిమా

కాకినాడ : సినిమా మెజస్టిక్

గుంటూరు : బాంబే టాకీసు

బళ్లారి : రాయల్ పిక్చర్ పాలెసు

ప్రాత మిత్రులను పరామర్శించ టానికి — కొత్త మిత్రులను కూర్చు కోడానికి పయనం కట్టుతుంది. రసమూర్తుల రాకకు ఎదురుచూస్తూ ఉంటుంది.

మద్రాసు పారగన్ టాకీస్‌లో 9-వ వారము

బెంగుళూరు సాగర్ టాకీస్‌లో 3-వ వారము

THE VAUHINI PICTURES LTD.,

*43, Acharappan St, MADRAS*


Printer, Publisher and Editor: N. V. RAMANAIDU, Zamin Ryot Power Press, 168 Danduvari St, Nellore.